
# ఆశ్చర్య సందర్భాలు

మా. గోఖలే



ఆరోజు ఋతుపవనాల తీవ్రత పురుములూ మెరుపులతోనూ, వాయువేగం డెబ్బయ్ అయిదు కిలోమీటర్ల వేగంతోనూ వర్షము స్వల్పమూ, అధికమూ, అత్యధికంగామో వుండేందుకు అవకాశాలేర్పడే సూచనలు ప్రబలంగా వుంటున్నప్పటికీ, యీ సూచనలు సన్నగిల్లిపోవటమో, అసలు లేకుండా పోవటమో కుదరలేని లక్షణాలు కూడా వుంటున్నందువల్లంగానూ, బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వాయుగుండం కొన్ని ప్రత్యేక లక్షణాలేర్పడేపక్షంలో అది ఎటుగా పయనించినా పయనించగల అవకాశాలకూడా తక్కువమాత్రంగా కనపడే పరిస్థితులు కూడా సంభవించబడుతున్న సందర్భాలుండబట్టిన్నీ. ...తలకు యీనాడు కొంచెం ఋతుపవనాల కదలికలు చీకాకులూ గలిబిలీలూ కలిగించే సూచనలు బలవత్తరంగా వుండకపోవచ్చునని. రేడియో వార్త.

అయినా-కూలిజనం, నౌకర్లూ, బంట్రోతులూ, పూజార్లూ, చిన్నా పెద్ద వుద్యోగస్తులూ, విద్యార్థులూ, టీచర్లూ, లెక్చెరర్లూ, ప్రొఫెసర్లూ, ఆఫీసర్లూ, కోర్టులవారూ, వ్యాపారవర్గాలూ ఎవరి పనులకు వారు చేరి, స్తిమితపడ్డం జరిగి, ఆ సమయానికే వీరి తాలూకు వివిధ వర్గాలకు చెందిన మహిళలు, స్వల్పంగా స్వేచ్ఛావాయువులు పీల్చుకునే పదకొండుగంటల సమయంకూడా అయింది.

అది రామ్మోహనరావుగారి పెదభవనం తాలూకు పెద్ద హాలు. అందులోకి యిటు వీధివేపునుండి జానకమ్మ ప్రవేశించటం, అటు భవనంలోనుండి రామ్మోనరావుగారి గృహిణి, రాజమ్మ ప్రవేశించటం ఒకే ఘడియలో—విఘడియల్లో జరిగి పోవటం జరిగింది.

"ఓహో, జానమ్మగారే! ఏమిటీ విచిత్రం! అవుతే యివాళేదో విశేషంవున్నదన్నమాటే! రాండి, రాండి—యింకా నయం, మాయింటి యుద్ధరంగంలోంచి యిప్పుడేల బయటపడి కాస్తగాలి పీల్చుకుంటానికి యిటు పటం జరిగిందిగాని లేకపోతే—అబ్బబ్బ. యీ కొంపనోదారికి తేవటం యీ భూప్రపంచంలో ఎవరివల్లా కాదంటే నమ్ముతారా? యీదైవర్లు రామయ్యా రంగయ్యా, బంట్రోతులు సుబ్బయ్యా సూరయ్యా, నౌకర్లు వెంకయ్యా వీరయ్యా, పనిమనుషులు రామీ, షోమీ, వంట మనిషి మాణిక్యం రోజూ నా ప్రాణం నిలువునా తోడుతున్నారంటేనమ్మండి జానకమ్మగారూ. ఆయనకేం, యిట్టే తుర్రున కార్లో పోతారు; మరీదైవర్లు, బంట్రోతులూ, నౌకర్లూ, పనిమ... వంటావిడా యీయింటివో... రాకుండా చూడటమంటే ... ప్రాణాలూ ఎటుపడి పోతయ్యో ... విధంగా చెప్పాలో తెలియట... నమ్ముతారా! ఏమోనమ్మ, యీ... ఆరువేలు జీతం అని పేరుకే గా... కర్పూరంల్లే ఎటు హరించుకు... మరి,అంత పెద్దఉద్యోగి, ఉదే పన... ఒక్క క్షణం ఆయనకు ఊపిరి ... నాకా యీ నౌకర్లూ యీభవనం, ... తలవెంట్రుకలన్నీ బయట పడి... తరిస్తుంటే మావిషయం ఎంతవిన... వుంటున్నదో ఏంచెప్పను జాన... పేరుకు వున్నది యిద్దరు పిల్లలే... గాని ఏలోటూ జరగటానికి వీ... ఎంత బంట్రోతులు వాళ్ళ ... చూస్తున్నావాళ్ళు పిచ్చి పిచ్చిగా గుడ్డలూ వేసుకుంటుంటే చూస... కోలేము గదా! యింత చేసినా ... న్నాళ్ళకు కార్లో పంపకపో... ప్రాణాన్ని కొరుక్కు తింటాడన... అని ఆ భవంతి యజమానురాలు ... చెప్పుకు పోతున్నది కొంచెం చెప్పవలసింది వుండవలసినంతా

వుంటున్నా. స్నేహపరంగా అక్కడకు వచ్చి చేరిన జానకమ్మ, విషయం పోకడ యిట్టే గ్రహించినదై, వుపేక్ష కుదదని— వెంటనే రాజమ్మను మధ్యలోనే వారించి— వుభయులం మాట్లాడుకోవలసింది కూడా కొంతవుందని సూచిస్తూ—


"కాదుటండీ మరి, రాజమ్మగారు మీరు యింత చెబుతున్నారా, యింతకన్న వెయ్యి రెట్లు నేననుభవిస్తున్నందువల్ల మీ గోల నా కర్థమవుతున్నదిగాని యింకొరవుతే అందులో ఒక్క మాట వినిపించుకోగలరా? నేను వొద్దు మొర్రో అంటున్నా మా వారే మన్నా నా మాట బుర్ర కెక్కించుకుంటా రాఏమన్నా ఆ 'యింపోర్టెడ్' కారు యీయనగారికి ఎప్పణ్ణుంచో స్నేహితుడైన ఆ అమెరికన్ దొర వాళ్ళదేశం వెళ్ళిపోతూ వీర్ని తీసుకోమని బలవంతం చేస్తే, యీయనగారు కాదని ఎలా అనగలరో మీరే చెప్పండి, రాజమ్మగారూ? పోనీ యీభై వేలకు ఒక్క నయాపైస తగ్గిందా అంటే అదీ లేకపోయె! యీయన స్నేహితులంతా ఆ కారెంతో బాగుందని ఎంత మెచ్చుకుంటే మటుకు, మనకూ కాస్త కంట్రోలు వుండాలా లేదా మీరే చెప్పండి-అదే నేననేది. మా పెద పిల్లవాడి చేతిలో యిప్పటికో రెండు కొత్తకార్లు ఏకీలు కాకీలు వూడిపోయి ఓ కొలిక్కి వచ్చినై. వాడి సొంతానికో మనూరైన కారోటి పారేస్తే మీ కార్ల జోలికే వాడు రాకుండా పోనుగా?' అని నేను పోరగా పోరగా యిదిగో యిప్పటిగాని ఓ దారికి రాకపోయే—" అని జానకమ్మ విషయం ప్రారంభిస్తుంటే—"

"మంచిపని చేశారు! యిదిగో యిలాగే ఓ మంచి మాడల్ మార్కెట్లోకి కొత్తగా వచ్చిందని యీమధ్యే మావారో "ఫోర్ బాండు రేడియో" తెచ్చారో లేదో, యీయన గారి తమ్ముడు అదికాస్తా చూసి యీయన ప్రాణం తోడి దాన్ని తన్నుకుపోతే, అంతకన్న అద్భుతంగా వున్న "ఫారిన్" సెట్టొకటి అనుకోకుండా దొరికిందని, పదివేలూ పెట్టి దాన్ని యింటికి తెచ్చేదాకా వీరు నిద్ర పోలేదుగా! యింతగ్రంథం నడిచిందామరి, నాలుగు రోజులన్నా తిరగనన్నా తిరక్కుండానే మొహాన కొట్టినట్టు నాతమ్ముడు అమె



రికానుండి వస్తూ వీటిని తలదన్నే యింకో కొత్తరకం "రేడియో-కమ్-కార్డుప్లేయరు" మావారికి ప్రెజెంటు చేసి మరీ చక్కాపోయాడు చూశారా యీవింత! యీ మొగవాళ్ళింక దండగమారి పన్లు చేస్తారో వింటున్నారుగా, జానకమ్మగారూ!" అని రాజమ్మ అంటుంటే-


"అదే నాకు వింతగా వుంటుంది! ఒక్క కుటుంబానికి ఒక్క ఫ్రిజ్" న్న ఎందుకు చెప్పండి, రాజమ్మగారూ! ఇప్పటికి "బూబిర్" దొకటీ, "స్పెన్సర్" దొకటీ రెండు "ఫ్రిజ్"లు వున్నా అదృష్టాయన కెంత చాదస్తమో చూశారా? "కెల్వినేటర్" అనే కొత్తరకం చాలా "హైక్వాలిటీ"ది మార్కెట్లోకి వచ్చిందని స్నేహితులంటే, వీటి



కన్న పెద్దసైజు "ఫ్రిజ్" ఎనిమిదివేలుపెట్టి తెచ్చారు. బాగానేవుంది-కాని దీన్నిట్లో ఏంపెట్టాలో తోచక చస్తున్నామనుకోండి, రాజమ్మగారూ" అని జానకమ్మ చెప్పక తప్పకపోతుంటే-

"చివరికి నేనుకూడా యీ మొగవాళ్ళని ఏమీ చెయ్యలేమనే నిర్ణయానికొచ్చా, జానకమ్మగారూ. ఈ "షిఫాన్"చీరెలు ఎప్పుడో ఒకటి రెండుకు మించి నేను వాటికి ఎక్కువగా కట్టటం మీరెప్పుడైనా చూశారా చెప్పండి జానకమ్మగారూ? అవి కట్టుకున్నది మొదలు వొళ్ళంతా బయటపడుతున్న మాదిరిగా అనిపించి-ఇదోరకంగా మనసు ఎక్కడికో లాక్కుపోతున్నట్టుగా వుంటుందా మరి-మీరు మాట వరుసకన్నా నాకు చెప్పకుండా ఓ హితుడు అమెరికా వెళ్తుంటే చెప్పారట, ఆస్నేహితుడు కాస్తా జ్ఞాపకం పెట్టుకుని మరీ వున్నరంగూ వున్నడిజైనూ రెండోది లేకుండా పదిహేను అమెరికన్ షిఫాన్ చీరెలు తెచ్చి యీయన చేతిలో పెట్టి, మరీ వెళ్ళారు. చూశారా? ఒక్కొక్కటీ అరువందలట! పదిహేను చీరెలూ కలిసి తొమ్మిది వేలట, విన్నారా. జానకమ్మగారూ? అయితే ఒక్క సుగుణం ఇందులో ఏమిటంటే, ఆ చీరెలే ఇక్కడకొంటే పద్నాలుగువేలకు తక్కువకు దొరకవని రాసిస్తా—ఏమంటారు? అని రాజమ్మ అంటూ పోతుంటే.

## దీపావళి కొందొకచో అమావాస్యయే !




"కొంచెం నిదానించి లోతుగా చూస్తే అదీ నిజమే మరి! అయినా అందుకే గందండీ నేనంటం! యీ మెంగవారేం చేసినా చెల్లుతుందనేగా వీరీరకం చేయటం! చూడండి, నాకు నగల పిచ్చి లేదని మావారికి బాగాతెలుసు. అయినా ఆయన చేతులు వూరుకుంటే, యికనేం! మొన్నీ మధ్యే చైనాబజారు వేపు ఎందుకో వెళ్తూ నేను చెపుతే నమ్మరు గాని. మావారి హస్తరేఖల్లో ఏమూలో ఎంత సన్నమైనా హరించుకుపోయ్యే గీత వుందంటే, నమ్మండి! అందుల్లో ఆ బాపాలాల్ నగల షాపులోకి వెళ్తే ఎవరి బుద్ధి ఎటు పోతుందో మనకు తెలియదు గనకనా! వీరు షాపులోపలికి యిట్లా అడుగు సాంతం పెట్టకుండానే వీరికి తెలిసిన ఆ షాపు వారు ఆ కిందటి రోజే ఓ కొత్త "పాటర్న్ బాంగిల్స్" వచ్చాయని వీరికి చూపించటం – అయ్యో రామ – చెప్పానుగా వారి చేతి రేఖల్ని గురించి – ఒక్కో జత మూడు వరలట; ఇరవై వేల చిల్లరా పెట్టి ఆ జతలూ తెచ్చారు! ఇవిగో, యీవేసుకున్నవి అవే, రాజమ్మగారూ. ఎలా వున్నయ్?" అంటూ జానకమ్మ, తళతళ మెరుస్తున్న తన రెండూ హస్తాలూ జాపుతుండగా.

"ఏమోనమ్మ, బంగారం నగలు ఏవి చూసినా నాకు అన్నీ బాగానే వుంటాయ్! యిదిగో చూడండీ, మీ వారి చేతిలో ఆ రేఖేదో వుందన్నారే, దానికి యింకో రెండంగుళాల పొడుగు రేఖ మావారి చేతిలోనూ వుంది లెండి. అసలు వీరు యీ నగలు ఎన్ని తెస్తారో ఏమో నాకు జ్ఞాపకం కూడా వుండి చావదాయె! సరిగా వారమన్నా అయిందో లేదో వీరా రవ్వల 'నెక్లెసు' తెచ్చి యిప్పుడూ మీకీ నగల ప్రసక్తి తెస్తేనేగాని దాన్ని ఆ గాడ్రెజ్‌లో పెట్టిన విషయం గుర్తుకు రాకపోయే. చూశారా మరి? నగలు వున్నా పెట్టుకునే గీత కూడా వుంటం జాతకం అంటారా, కాదంటారా? యింకో విచిత్రం కూడా ఏమిటంటే, యీ నగలు మనం యిలా పెట్టుకుని ఏ బజారుకో వెళ్తామే అనుకోండి కత్తులు, కటార్లు, తుపాకులు చూపించి మెడలో వున్నవాటిని వున్నట్టే తెంచుకు పోతుంటే గుడ్లు మిటకరించి చూస్తున్నామా లేదా? సరిగా అలాంటి సమయాల్లోనే నాకు అనిపిస్తుంటుంది 'నాకేగనక అధికారం వుంటే స్త్రీల నగలకు రక్షణ యివ్వలేని చచ్చు ప్రభుత్వాన్ని డిస్మిస్‌చేసి, అలా రక్షణ యివ్వగలిగే ప్రభుత్వాన్ని తక్షణం ఏర్పాటు చేస్తాను–'అని, నామతి బండలుగాను, చూశారా జానకమ్మగారూ, అసలు చెప్పదల్చుకున్న విషయాన్ని ఎలా దాటవేస్తున్నానో? యింకో పదిహేను రోజులకు మా వారి 'పార్టనర్' గారు అమెరికా నుండి తిరిగి వస్తున్న సందర్భంలో 'అబిడ్స్ టరీ'లో మా వారు ఓ పెద్ద 'పార్టీ' ఏర్పాటుచేస్తూ గవర్నరుగార్ని పర్సనల్‌గా ఆహ్వానించేందుకు నన్నూ వెంట తీసుకు వెళ్తే, ఆ గవర్నరుగారు ఆహ్వానాన్ని వెంటనే అంగీకరించటమే కాదు, మొన్న వారు కొన్న రవ్వల నెక్లెసు నా మెడలో చూసి చాలా బాగుందని కాంప్లిమెంటు చేస్తే, సిగ్గుపడి చచ్చాననుకోండి, జానకమ్మగారూ!" అంటూ రాజమ్మ చెబుతుంటే—

"కొంపతీసి, సరీగా యింకో పదిహేను రోజులకే మా వారు ప్రధానమంత్రి గార్ని ఆహ్వానిస్తున్న తేదీ మీ పార్టీ తేదీ ఒకే రోజు క్లాషు కావటం లేదుకదా? మా వారు 'ఛాంబర్ అఫ్ కామర్సు'కు ప్రెసిడెంటని మీకు తెలిసేవుంటుందిగా? 'ఛాంబర్ గోల్డెన్ జూబిలీ' సభలు చాలా గ్రాండుగా, సక్సెస్‌ఫుల్‌గా జరపాలని మావారు 'ఫ్లయిట్'లో ఢిల్లీ వెళ్ళి ప్రధానమంత్రిగారిచేత ఆహ్వానాన్ని వొప్పించి మరీ వచ్చారు...." అని జానకమ్మ పతాకస్థాయికి చేరుతున్న అదేసమయానికి—

"రాజమ్మగారున్నారండీ! నమస్కారమండి. నేను —" ఆ హాల్లోకి ఒక లెదరు బాగ్‌తో ప్రవేశించిన ఆ మహిళ, ఒక రెదురుగా ఒకరు మోహరించివున్న రాజమ్మా జానకమ్మ సమక్షానికొచ్చి నుంచుని, అక్కడ జరుగుతున్న పరిస్థితిని యధాతధంగా బేరీజు చేసుకోగలిగినదై, వచ్చిన పనిని పురస్కరించుకుని, వెంటనే విషయావిష్కరణ చేస్తుండగా—

నమస్కారం– వుండండి – చూశారండి జానకమ్మగారూ, వీరు తమపార్టీకి ముందర ప్రధాన మంత్రి గారి దగ్గరకే నేరుగా వెళ్ళారట, కాని సమయానికి అక్కడ ప్రధానిగారు లేకపోయిన విషమపరిస్థితుల్లో మావారు నిరుత్సాహపడక మన ప్రెసిడెంటుగార్ని కలిసి ఆహ్వానించారు–బహుశవారు నూటికి తొంభైతొమ్మిదీ మన ప్రాతిక పాళ్ళు వీరిపార్టీకి వచ్చే సూచనలు ప్రబలంగా కనుపిస్తున్నవని అనుకుంటున్నాం–"అని రాజమ్మ అంటుంటే–

"మీరు–నాకు రెండు నిముషాల వ్యవధి నిస్తే"–అని ఆ వచ్చిన మహిళ చొరవ చేసుకుంటున్నా–

"వ్యవధా? వుంటమా? చచ్చినా వుండదు–అందులో ప్రధానిగారు వస్తున్నారంటే మహిళాలోకంలో నాకు నా తలవెంట్రుక

లన్ని పనులుంటాయ్—" అని జానకమ్మ అంటుంటే—

"అదీ నేననేది—మావారు పిలిస్తే—యీ ప్రెసిడెంటుగారు రాకొంటారా, సొంతం మా అంతు తేల్చకామానడు." అని రాజమ్మ అంటుంటే—

"రాజమ్మగారూ! ఒక్క సెకండు మీరు నామాట వినాలి—" అని వారి మధ్యలో దూరి ఆ మహిళ అంటున్నా—

"సెకండ్లా? సెకండ్లమీదే వు ది వున్న వ్యవహారమంతా—యీ "హోటల్ చోళా"లో ఎంతమందికి డిన్నరు ఇవ్వాలో—నా నెత్తిన యీ "ఆర్గనైజేషన్ల" గొడవొకటి కూడా వచ్చిపడిందాయె—" అని జానకమ్మ తల పట్టుకుంటుంటే—

"కొంపలంటుకుంటయ్—ఇప్పుడు వేమ వున్న వశంగా బొంబాయి "ఎక్స్ ర్ బస్సు"లో వెళ్లి హేమమాలిని భరతనాట్యం ప్రోగ్రాం ఫిక్స్ చెయ్యకపోతే ఈయన గారు నా గొంతు అమాంతం పిసికేసారు"—అంటూ రాజమ్మ రెండు చేతులూ పైకెత్తుతుండగా—


"రాజమ్మగారూ, యీ వొక్క మాట వినండి చాలు—వారంలో జరగబోయే మా 'రవీంద్ర లైబ్రరీ డైమండ్ జూబిలీ' సభలకు అని ఆ మహిళ సాధ్యమైనంత రాజమ్మ చెవి దగ్గరగా నోరు పెట్టి బిగ్గరగా వూత్తుంటే—

"అబ్బ—నా చెవి కొరుకుతున్నది ఈవిడెవరో—ఎవరమ్మా నువ్వు, నా చెవిలో శంఖం పూ త్తావు యివ్వట్టుంచే—" అని రాజమ్మ, తూటు పడిన చెవిసాపు చేసుకుంటుంటే—

"అవును, రేపు మా వారి గోల్డెన్ జూబిలీ విందులో ఎవరూ శంఖాలు వూద కుండా యివ్వట్టుంచీ జాగర్త పడాల్సిందే! యింకా నయం, అమెరికాలో యీ రవి శంకర్ను రేపటి విందులో సితార్ వాయించటానికి ముందుగానే బుక్ చేశారు కాబట్టి సరిపోయిందిగాని, లేకపోతే మావారు నాచెవిలో మృదంగం వాయించరూ—అయ్యెందోయ్—యీవిడ నావేపుకూడా చూస్తున్నది, నన్ను కూడా శంఖుతరితం పట్టిస్తుందా ఏమిటి, అమ్మా?" అంటూ జానకమ్మ తన గుండెలమీద చేతులు అడ్డం పెట్టుకుంటుంటే.

యీ "లైబ్రరీ రవీంద్ర" సభలు చాలా పెద్ద ఎత్తున జరిపించకపోతే—అంటూ తన

## దీపావళి కొందొకచో అమావాస్యయే




రెండు చేతులూ రాజమ్మ రెండు భుజాల మీద మోపి, ఆ మహిళ అంటుంటే—"యిదేమిటీ, యీవిడ నారెండు జబ్బలూ పట్టుకు తోస్తున్నదీ—ఏవమ్మోవ్, నువు ఏమనుకుంటున్నావో, మావారు అఖిల భారత బాక్సింగ్ సంఘానికి ప్రెసిడెంటు—నీవొళ్ళు చిగ్గొట్టేయిస్తాను—" అంటూ ఆ మహిళను రాజమ్మ తప్పించుకుంటుంటే—

"సందర్భం రానే వచ్చింది. గనక చెప్పేస్తున్నాను—కిందటి సంవత్సరమే మావారు రోమ్ నగరంలో జరిగిన 'వరల్డ్ ఎథెలెట్స్ ఆసోసియేషను' మహాసభలకు భారతదేశం నుండి శాశ్వత ప్రతినిధిగా వెళ్ళొచ్చారు—కావాలంటే రుజువు పరుస్తాను గనుక నా విషయంలో మటుకు నాగుండెల మీద చేతులు పెట్టావంటే! తగిన శాస్తి చేయిస్తాను—" అని జానకమ్మ అంటుంటే—

"ఒట్టు—నేనేపాపం ఎరగను—అస్సలు ముందు మీరు నాకున్న మతి పోగొడుతున్నారు. యీ "లైబ్రరీ జూబ్లీ వీరేంద్ర" మహాసభలకు—" అని ఆ మహిళ—ఘుమాయుగా అరుస్తుంటే—


"తెల్లవారి లేచింది. మొదలు యీలైబ్రరీ లంటూ—వీళ్ళ వొద్దు మొర్రో అంటున్నా మూటలు మూటలు పుస్తకాలు తెచ్చి మీద కుమ్మరించి పోతున్నారు! అందులో మావారు "యావద్ భారత గ్రంథాలయం"కు ఆజన్మ సభ్యులు కూడాను. యిల్లంతా పుస్తకాల మయం—కాలుతీసి కాలుపెడ్తే మీద విరుచుకు పడుతున్నయ్యాపుస్తకాలు—వూరుకున్న కొద్దీ వీళ్ళు ఎలా పెచ్చుమీరి పోతున్నారో చూశారా, జానకమ్మగారూ!" అని రాజమ్మ అంటుంటే—

"యింకానయం, యిప్పటిదాకా వాకెవరూ తోడు లేరనుకుంటున్నా, చూశారా? యీ మధ్య గారామధ్య జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో సాహిత్య గోష్ఠి చర్చలకు అధ్యక్షుడుగా వెళ్ళొచ్చినప్పట్నుంచి యిల్లంతా యీ పుస్తకాలు పుట్టలు పెరిగినట్టు పెరిగేవి పెరగుతుంటే, ఏ గ్రంథాలయాల వాళ్ళో వచ్చి కనబడ్డవి కనబడ్డట్టు పెట్టించుకొని ఆ పుస్తకాల్ని తీసుకు చక్కా పోతున్నారు—" అనిజానకమ్మ అంటుంటే—"

"ఈశ్వరానుగ్రహంవల్ల రాజమ్మ గారితోపాటు జానకమ్మగార్ని చూసే మహాభాగ్యం కూడా కలిసొచ్చింది—మా 'జూబ్లీ డైమన్ల పార్టీకి మీరుభయులూ—" అని ఆ మహిళ సాత్విక ముద్రలో రెండు చేతులూ జోడించి అంటుంటే—

"కొంపలంటుకున్నయ్—చూశారా జానకమ్మగారూ? నేనీ రకంగా టైము వేస్టు చేస్తుంటే యింకేమన్నా వుందా, మీరే చెప్పండి? యీ గవర్నరుగారి పి. ఏ. ను కలిసి మాట్లాడవలసింది ఎంత వుందో —

దీపావళి కొండొకచో అమ వాస్యయే !




నా మతి బండబారను — "అని రాజమ్మ అంటుంటే —

"మీ రేమిటి — మీ కన్నా వెర్రెట్లు నా పొజిషను ప్రమాదంగా వుంటే, నమ్ముతారా? నా బుర్ర పూర్తిగా చెడింది - ఎంత పనైందో చూశారా? అసలీ యీ ప్రధాని మంత్రి గారికి చేయవలసిన ఏర్పాట్లతో వుక్కిరి బిక్కిరై చస్తుంటే — నా రవ్వల దిద్దులూ రవ్వల గాజులూ రవ్వల వుంగరాలూ ఎక్కడ పెట్టానో జ్ఞాపకం వచ్చి చావటంలేదు, ఎలా చచ్చేది?" అని జానకమ్మ అంటుంటే —

"యిక్కడేనాకు మండేది! మీరు యింతల్లే వచ్చి యింకా జ్ఞాపకం చేయకపోతే నగతేం కాను? ఎంత పేపటికీ యీ నగల్ని వాడు కున్నన్ని వాడుకుని ఆ పనైనాక వాటిని ఎక్కడెక్కడో గిరవాటు వేసేయటం ఎంత దురలవాటో, చూశారండీ? అటు వీరి పార్టీకి ప్రెసిడెంటుగారు వస్తూ వుండటం, యిటు నేను తగుదునమ్మా అంటూ — ఆ రైముకు ఏ నగలూ కనపడక — దిగదుడుపుగా వారి కెదురు వెళ్ళడం — అవ్వ — ఎంత సిగ్గు" అని రాజమ్మ అంటున్న సమయంలో —

"రామ్మోహన రావు గారున్నారా డీ? మీరు వారి భార్య రాజమ్మ గారను కుంటా — యిదిగో ఆర్డరు — మీ యిల్లుసోదా చెయటానికి వచ్చాం — వీరెవరూ? రంగబాబు గారి భార్య జానకమ్మగారా? మంచిది" అని యింకా అరుగురు విచిత్రంగా చూస్తున్న మనుషుల్లో మెరుపు మెరిసినట్టు అక్కడ ప్రత్యక్షమైన ఆ పెద్దమనిషి, ఆదో ధోరణిలో వచ్చినపని వినిపించగా —

"ఏమిటి జానకమ్మ గారూ ఈయన గారంటున్నది? వీరు దొంగల ముఠా వారేమిటి ఖర్మ?" అని రాజమ్మ అంటే.

"తప్పకుండా వీరు వారే! యీ సినిమాలు చూసిచూసి చిచ్చుపిడుగులు యిలాతయారైనారు. వీళ్ళ మొహం మండ! ఆడవాళ్ళం వొంటరిగా వుంటంచూసినోట్లో గుడ్డలుకుక్కి అందినవందినట్టు దోచుకు పోతారు — అని జానకమ్మ అంటే — "మీధోరణి చూస్తుంటే సినిమాలు మీ మస్తకంలో బాగా యిమికినట్టుగా వుందే-వు. కానీ యండి మీపని — ఆ వ్యక్తి మిగతా అరుగుర్ని ఓ పక్కకి ఆజ్ఞాపించగా — "యి... జానకమ్మగారూ, అదేదో ... మీ రన్నా దాన్ని సరిగా చూశారా, జానకమ్మ గారూ? ఏమయ్యోయ్, మీరు నిజంగా ఎవరైనా గవర్నమెంటు తాలూకు అధికారులవుతే మావారికి గవర్నరుగారు ప్రాణ స్నేహితులు, మిమ్మల్ని పెండ్లమీద డిస్మిస్ చేయిస్తాను ఏమనుకుంటున్నారో" అనిరాజమ్మ అంటే —

"అదే, యిందాకణ్ణుంచీ ఆలోచిస్తున్నా — నిజంగా వీరు వారవుతే, మావారు యివ్వాటికిప్పుడే ప్రధాన మంత్రి గార్తో ఫోన్లో మాట్లాడి, వీళ్ళని నేరుగా యిక్కణ్ణుంచే రాయవేలూరు బంది... కు పంపించేయ గలరు — వీళ్ళ ... ఎలా తెలుస్తుంది. పాపం? ఏమర్రా ... రు నిజంగా గవర్నమెంటు తాలూకు ... ఏమిటి? ఏమైనా మన మర్యాద వన... వుంచుకుంటానికైనా వీర్ని కాస్త కూర్చోమని, కొంచెం కాఫీ గట్రా యిప్పిస్తేమంచిగాదు, రాజమ్మగారూ?" అని జానకమ్మ, రాజమ్మను కన్నుకొడ్తొంటే —

" మా 'జాలీ లైబ్రరీ రవీంద్రులు' మళ్ళీ వస్తారు — అందరికీ వందనాలు —" అంటూ ఆ మహిళ, జోడించిన రెండు చేతుల్లో నుంచున్న పళంగానే ఒక్కో అడుగు వెనక్కు వీధి గుమ్మం వేపు వేసుకుంటూ వెళ్తూ వుండగా —

బయట — "ఋతు పవనాల తీవ్రత ఆ నాటికి అధికమూ, అత్యధిమూ, స్వల్పముగా కూడా లేకుండా, వాతావరణం సామాన్యమూ సర్వ సామాన్యంగానూ వుండగల సూచనలు స్పష్టంగా కనుపిస్తున్నవి" అని ప్రాంతీయ రేడియో వార్త.


Edited & Published by V Leelavathy Raghavaiah, at 1-8-4/1/1, Chikkadpalli, Hyderabad-20 &
Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-500 020.